ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.03.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఈరోజు ఉప ఎన్నిక జరుగుతోంది.
2. రంగారెడ్డి జిల్లా బుద్వేల్ లో తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నిన్న శంకుస్థాపన చేశారు.
3. పి హెచ్ డీ కోర్సులో ప్రవేశాలకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ ను ప్రాతిపదికగా తీసుకోవాలని యుజిసి ఛైర్మన్ అన్ని విశ్వవిద్యాలయాలకు సూచించారు.
4. ఈరోజు, రేపు రాష్ట్రంలో సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ తెలిపింది.

-----------

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక:

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ ఈరోజు జరుగుతోంది. 10 పోలింగ్ స్థానాల్లో, మొత్తం 1 వెయ్యి 439 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. శాసనమండలి సభ్యుడు కె. నారాయణరెడ్డి రాజీనామా కారణంగా ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. శాసనసభ ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి, కల్వకుర్తి శాసనసభా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కాగా ఈ ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫు నుంచి ఎం. జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుంచి నవీన్ కుమార్ రెడ్డి, మరో స్వతంత్ర అభ్యర్థి పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 2వ తేదీన జరుగుతుంది. ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం ఈ ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించుకోనున్నారు. కోడంగల్ శాసనసభ్యుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో, మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లుచేశారు. ఎన్నికలు పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి తరలిస్తారు.

యాడ్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ..వనపర్తి...

వనపర్తి జిల్లా కేంద్రంలో పోలింగ్ సజావుగా సాగుతుంది. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తన ఓటు హక్కును ఎక్స అఫీషియో మెంబర్ హోదాలో వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయానికి 150 మంది ఎంపిటీసీలు, ఎంపీపీలు వార్డ్ కౌన్సిలర్లు, జెడ్పీటిసీలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 68.8 ఓటింగ్ శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వనపర్తి జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి నగేష్ ఆకాశవాణితో తో మాట్లాడుతూ పోలింగ్ సజావుగా సాగుతోందన్నారు. పోలింగ్ కేంద్రం నుండి వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలో ఉంటుందన్నారు.

-ఎం.ఎస్.ఎల్, పిటిసి,మహబూబ్ నగర్, పిటిసి వనపర్తి

హైకోర్టు శంకుస్థాపన

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ లో తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నిన్న శంకుస్థాపన చేశారు. ఆయనతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ పి.వి.సంజయ్ కుమార్, జస్టిస్ ఎస్.వి.భట్టి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథేలు భూమి పూజ నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో 31 జిల్లాలోని 32 ఇ-సేవా కేంద్రాలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... న్యాయస్థానాల్లో మౌలిక వసతులు కీలకమని, వసతులు ఉంటే రెట్టింపు పని చేయగలరని అన్నారు. న్యాయస్థానాల్లో కొత్తగా ఏర్పాటు చేజే మౌలిక వసతులు మెరుగైన పని పరిస్థితులు కల్పిస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

-డెస్క్

యుజిసి, పిహెచ్.డి:

పి.హెచ్.డి కోర్సు లో ప్రవేశాలకు 2024-25 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ – NET స్కోరును ప్రాతిపదికగా తీసుకోవాలని దేశంలోని అన్ని యూనివర్సిటీలను ఆదేశించినట్టు యు.జి.సి ఛైర్మన్ మామిడాల జగదీష్ కుమార్ సామాజిక మాధ్యమం వేదికగా వెల్లడించారు. యూనివర్సిటీలు నిర్వహించే ఎంట్రన్స్ లకు బదులుగా నెట్ స్కోరు ను ప్రాతిపదికగా తీసుకుంటారనిపేర్కొన్నారు. 2024 జూన్ లో నిర్వహించే నెట్ పరీక్షకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియవచ్చే వారం ప్రారంభం కావచ్చని, ఇందుకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రయత్నాలు చేస్తున్నదని ఆయన వెల్లడించారు.

–ఎన్.ఎస్.డి

ఈసేవ కేంద్రం...

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ - సేవా కేంద్రాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్ సూచించారు. ఈ కేంద్రాన్ని నిన్న సాయంత్రం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.డి.వై. చంద్రచూడ్ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు ఈ - సేవా కేంద్రం ద్వారా కేసుల స్థితిగతులు, కేసుల పూర్తి సమాచారంతో పాటు సర్టిఫైడ్ కాపీలను పొందవచ్చని అన్నారు. ఈ - సేవా కేంద్రం ద్వారా 12 రకాల పౌర సేవలను ప్రజలు పొందవచ్చని తెలిపారు.

పిటిసి, మహబూబాబాద్

కేటీఆర్ పర్యటన.....

మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా లో పర్యటించనున్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లోని ముస్తాబాద్, బంధనకల్,గన్నే వారిపల్లెలో ఆయన పర్యటిస్తారు.గన్నేవారిపల్లెలో వడగళ్లవానకు నష్టపోయిన పంటలను తారకరామారావు పరిశీలించను న్నారు.

--పిటిసి,రాజన్నసిరిసిల్ల

బిజెపి సమన్వయ సమావేశాలు:

రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా బిజెపి సమ్వయ సమావేశాలు ఈరోజునుంచి 4 రోజులపాటు జరగనున్నాయి. చేవెళ్ల, మహబూబ్ నగర్ పార్లమెంట్ సెగ్మెంట్లకు సంబంధించిన సమావేశాలలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొంటుండగా, మల్కాజిగిరి, నల్లగొండ నియోజకవర్గాల సమన్వయ సమావేశాలలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొంటారు.

-డెస్క్

కొత్త ఓటర్లు

వరంగల్ జిల్లాలో ఓటర్లుగా నమోదుకు అర్హత ఉండి. తమపేర్లను ఇంకా నమోదుచేయించుకోని వారిని వచ్చే నెల 15వ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య సూచించారు. స్వీప్ కార్యక్రమాల కార్యచరణ పై సంబంధిత నోడల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడిన కలెక్టర్ , ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా నమోదుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ఆదేశించారు.

--పిటిసి, వరంగల్

5k రన్...

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటుహక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడానికి మంచిర్యాలజిల్లాలో నిర్వహించిన 5కే రన్ ఉత్సాహంగా సాగింది. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జెండా ఊపి 5k రన్ ను ప్రారంభించారు. ఈ రన్ మంచిర్యాల ఐబీ చౌరస్తా నుండి బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు సాగింది....ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈ 5k రన్ ను మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించినట్లు తెలిపారు.

--పిటిసి, మంచిర్యాల

సమస్యాత్మక ప్రాంతాలు....

రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ, సిరి సిల్ల పోలీసు సబ్ డివిజన్ల పరిధిలో సమస్యా త్మక, సున్నితమైన ప్రాంతాలను పోలీసులు గుర్తించారు. సమస్యాత్మక ప్రాంతాల్లోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్లజిల్లా

పోస్టల్ బ్యాలట్ :

పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించనున్నట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. పోలింగ్

విధుల కారణంగా,  ఓటు వేయలేని వారి కోసం ఫారం 12 డీ లను అందుబాటులో ఉంచామని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ కోసం ప్రత్యేక నోడల్ అధికారిని నియమిస్తామని, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని అర్హులైన వారందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్ల

ఉష్ణోగ్రతలు

రాష్ట్రంలో  ఈరోజు, రేపు, ఎల్లుండి సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ తెలిపింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

DESK

ADD WEATHER

రాత్రి పూట ఉష్ణోగ్రతలు 25 నుంచి 26 డిగ్రీల వరకు అధికంగా నమోదవుతాయని వెల్లడించారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఏప్రిల్, మే నెలల్లో ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందంటున్న వాతావరణ శాఖ అధికారిణి శ్రావణి తెలిపారు.

జనగామ వైద్య ఆరోగ్యకేంద్రాలు

ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో, జనగామ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, మందులు, ఫ్లూయిడ్స్, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. చిన్నారులు, గర్భిణీలకు ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, పబ్లిక్ స్థలాల్లో తప్పనిసరిగా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు.

పిటిసి జనగామ

పెద్దపల్లి లోఫ్లాగ్  మార్చ్

లోకసభ ఎన్నికల నేపథ్యంలో , పెద్దపల్లి లో కేంద్ర బలగాలు నిన్న సాయంత్రం స్థానిక పోలీస్ లతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎసిపి కృష్ణ  మాట్లాడుతూ, ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా ఓటువేసేందుకు  వీలుగా, వారికి భరోసానిస్తూ,  పోలీస్ బలగాలలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. పెద్దపల్లి జిల్లా తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాలు ప్రాంతాలకు కూడా కేంద్ర  బద్రత దళాలు ఇప్పటికే చేరుకున్నాయని తెలిపారు .

--పిటిసి, కరీంనగర్

**PTC Nirmal district**

ప్రభుత్వం సూచించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ CMR లక్ష్యాలను పూర్తి చేయాలని నిర్మల్  జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.  రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సిఎంఆర్ లక్ష్యాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు తదితర అంశాల పై కలెక్టర్,  సమీక్షా సమావేశం నిర్వహించారు.

-పిటిసి, నిర్మల్

.